VICTORY

విక్టరీ

# సర్వాంగ ముహూర్త సారణి



"జ్యోతిషాచార్య"

Dr. పండిట్ మల్లాది మణి Ph.D

# సర్వాంగ ముహూర్త సారణి

**డా॥ పండిట్ మల్లాదిమణి,** Ph.D
1-1-730, గాంధీనగర్,
హైద్రాబాద్ 500 080.
Off: 040- 65151424,
Res: 040- 27608435
www.iidsindia.org

© Ln. **I. Ramakumar,** PMJF
Immadisetty Akkeswara Rao
Charitable Trust, Vijayawada.

ప్రథమ ముద్రణ : జనవరి, 2011
రివైజ్డ్ ఎడిషన్ : సెప్టెంబర్ 2013

వెల : రూ. 60/-

**సోల్ డిస్ట్రిబ్యూటర్స్**

**శ్రీ వెంకటేశ్వర బుక్ డిపో**
30-17-3ఎ, వారణాశివారి వీధి,
సీతారాంపురం, విజయవాడ-2.
ఫోన్ : 0866 - 2444156.

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
26-27-77, బాటా షోరూమ్ ఎదురు,
గాంధీనగర్, విజయవాడ -520003.
ఫోన్ : (0866) 2570192, 2570309

**సాయి వెంకటేశ్వర బుక్ డిపో**
ప్లాట్ నెం. 3,103, 2-4-1085,
సాయిలక్ష్మీ నికేతన్,
రామకృష్ణా హాస్పటల్ ఎదురు వీధి,
కాచిగూడ కుమార్ థియేటర్ దగ్గర,
నింబోలి అడ్డ, హైదరాబాదు - 500027.
**ఫోన్ : (040) 65528228, 24653879**
**(ఫాక్స్) 24745257, సెల్ : 9346771314**

**మనవి :** మాచే ప్రచురించబడిన అన్ని రకముల పుస్తకములు అన్ని ప్రముఖ బుక్ షాపు లలోను, విశాలాంధ్ర మరియు ప్రజాశక్తి బుక్ హౌస్ అన్ని బ్రాంచి లలోను లభించును. లభించని యెడల తదుపరి ముద్రణలో సరిచేయగలం. ఏ విషయమైన **ramakumarimmadisetty@yahoo.com** మెయిల్‌కు తెలియ జేయవచ్చును. మీకు కావలసిన పుస్తకాలకు : **SBI online A/c. No. 31712393082 సాయి వెంకటేశ్వర బుక్ డిపో, విజయవాడ** పేరున జమచేసి, మీకు దగ్గర గల ట్రాన్స్‌పోర్టు వివరాలు తెలుపవలెను.

***Published by :*** **విక్టరీ పబ్లిషర్స్, విజయవాడ.**

**We have made many efforts to present this book without errors. But some errors might have crept in. We do not take any legal responsibility for such errors and omissions. If you bring them to our notice we shall correct them in our next edition. All disputes are subject to Vijayawada Jurisdiction only.**

# సర్వాంగ ముహూర్త సారణి

రచయిత :

"జ్యోతిషాచార్య"

**డా॥ పండిట్ మల్లాదిమణి Ph.D**

అధ్యక్షుడు : భారతీయ దైవశాస్త్ర పరిషత్తు


**విక్టరీ పబ్లిషర్స్**

డోర్.నెం. 30-17-18, వారణాశి వారి వీధి, సీతారామపురం,

విజయవాడ - 520 002. ఫోన్ : 0866 - 2444156.

# విషయసూచిక

## అధ్యాయము - 1

## పంచాంగం

పేజీ నం.

1. తిథులు - వాటి ప్రాముఖ్యం వివరాలు .................................... 13
2. వారములు ........................................................................ 17
3. నక్షత్ర దోషములు ........................................................... 18
4. యోగము ......................................................................... 22
5. కరణము ......................................................................... 23

## అధ్యాయము - 2

## మీరు తెలుసుకోదగిన కొన్ని ముఖ్యాంశాలు

1. లగ్న పుష్కరాంశలు ........................................................ 24
2. నక్షత్ర విషఘటికలు (వర్జ్యము-ఘడియలు) .............................. 25
3. రాహుకాలము .................................................................. 26
4. దుర్మూహూర్తము .............................................................. 26
5. దగ్ధ యోగములు .............................................................. 27
6. సంవత్సరము .................................................................. 28
7. మాసము ......................................................................... 28
8. కార్తె................................................................................ 29
9. పక్షము .......................................................................... 29
10. లగ్న మాస, వర్ణ సంధి....................................................... 30
11. పెట్టుడు ముహూర్తములు ................................................... 30
12. అభిజిత్ లగ్న ముహూర్తము ................................................ 31
13. పంచాంగ పరిశీలన .......................................................... 32

## అధ్యాయము - 3

# ముహూర్త దోషములు

1. రాహు కేతు దోషము ........ 34
2. గురు మౌఢ్య దోషము ........ 35
3. శుక్ర మౌఢ్య దోషము ........ 36
4. ఆదిత్య బల దోషము ........ 36
5. ఆదిత్య పంచక దోషము ........ 37
6. గ్రహణ ముహూర్త దోషము ........ 39
7. లగ్న చంద్ర దోషము ........ 40
8. బలరహిత చంద్ర దోషము ........ 40
9. రిప్ప దోషము ........ 41
10. చంద్ర సంయోగ దోషము ........ 42
11. సూర్య సంక్రమణ దోషము ........ 42
12. అష్టమ కుజ దోషము ........ 43
13. లగ్నాష్టక దోషము ........ 43
14. పాపగ్రహ లగ్న దోషము ........ 44
15. బుధాశుభ దోషము ........ 45
16. భృగు షట్క దోషము ........ 46
17. సింహ గురు దోషము ........ 47
18. కర్తరి దోషము ........ 47
19. గ్రహ సంచార దోషము ........ 48
20. వక్ర గ్రహ దోషము ........ 48
21. ప్రకృతి ఉత్తేజ దోషము ........ 49
22. లగ్న సంధి దోషము ........ 49
23. లగ్న శుద్ధి ........ 50
24. లగ్న నవాంశ దోషము ........ 50
25. వేధ గ్రహ దోషము ........ 51
26. పంచక రహితము ........ 51

27. హరదుర్ముహూర్తాలు ........ 52
28. ప్రదోష నిర్ణయం ........ 52
29. అనధ్యయన నిర్ణయం ........ 53

## అధ్యాయము - 4

# గ్రహములు

రవి, చంద్రుడు, కుజుడు, బుధుడు, గురువు, శుక్రుడు, శని,
రాహువు, కేతువు. ........ 55

## అధ్యాయము - 5

# ముహూర్తాలు

1. నామకరణం ........ 64
2. అన్నప్రాశన ........ 66
3. కర్ణవేధ ........ 68
4. కేశ ఖండన ........ 69
5. అక్షరాభ్యాసము ........ 71
6. ఉపనయన ముహూర్తము........ 73
7. నిశ్చియ తాంబూల లగ్న పత్రిక ........ 78
8. పెండ్లి కుమారుని/ పెండ్లి కుమార్తెను చేయుట ........ 82
9. వివాహ ముహూర్తము ........ 84
10. గర్భాదానము ........ 92
11. క్రొత్తకోడలు అత్తవారింటికి వెళ్ళుట........ 94
12. సీమంతము ........ 97
13. పురిటికి పుట్టింటికి వెళ్ళుట ........ 99
14. కోడలు నవ శిశువుతో అత్తవారింటికి వెళ్ళుట ........ 100
15. ద్వితీయ గర్భము/ పుంసవనము........ 101
16. విదేశాలలో విద్యకు/ వృత్తికి వెళ్ళుట ........ 101
17. శస్త్ర చికిత్సకు........ 102

18. క్రొత్తగా ఉద్యోగములో చేరుటకు ........................................ 103
19. క్రొత్త వ్యాపారమునకు ........................................ 104
20. ఇంటిలో బోరు/ బావి త్రవ్వుటకు, సంపు కట్టుటకు ........................................ 105
21. గృహారంభము (శంఖుస్థాపన) ........................................ 105
22. సింహద్వారము ఎత్తుటకు ........................................ 106
23. గృహ ప్రవేశము ........................................ 107
24. నివాస స్థలము/ నివాసమునకు ఇల్లు కొనుటకు ........................................ 109
25. క్రొత్త వస్తువులు కొనుటకు ........................................ 111

## అధ్యాయము - 6

1. ముహూర్తదోషాలకు పరిహారాలు ........................................ 114

# అధ్యాయం - 1

# పంచాంగం

పంచాంగం అంటే ఐదు అంగాలు కలిగింది. అవి 1. తిథి, 2. వారం, 3. నక్షత్రం, 4. యోగం, 5. కరణం.

## తిథులు

ఈ అధ్యాయములో తిథులను గూర్చి స్థూలముగా విచారించుకుందాము. తరువాతి అధ్యాయాలలో రాశులు, గ్రహాలతో పాటు నక్షత్రాల అంశాలు ఎలా ఉంటాయో తెలుసుకుందాం. అంతేకాక శుభ కార్యములకు ఇప్పుడు ఏ వారము ముహూర్తమునకు పనికిరావో, ఏ నక్షత్రము ఏ ముహూర్తమునకు పనికిరావో, మరియు ఏ తిథి ఏ ముహూర్త మునకు పనికిరావో మనము విపులముగా చర్చించుట కంటే ఏ శుభ కార్యమునకు ముహూర్తము ఎలా నిర్ణయించాలో వ్రాసిన ప్రతి శుభ కార్యములలోను ఈ విషయమును వివరంగాను, విపులంగాను ఇవ్వబడినవి. అందువలన ఇచ్చుట తిథులను గూర్చి స్థూల ముగా విచారించుకుందాము. దీనివల్ల ప్రతి తిథిమీద ఒక అవగాహన మీకు కలుగుతుందని నా భావన.

అన్ని తిథులు 5 రకములుగా శాస్త్ర రీత్యా విభజింపబడినవి. 1. నంద తిథి. 2. భద్ర తిథి. 3. జయ తిథి 4. రిక్త తిథి. 5. పూర్ణ తిథి. 6.గండతిథి. ఇప్పుడు ఈ తిథుల గూర్చి తెలుసుకుందాము.

1. నంద తిథులు అంటే శుక్రవారము వచ్చే పాడ్యమి, షష్ఠి, మరియు ఏకాదశి తిథులు.
2. భద్ర తిథులు అంటే బుధవారము వచ్చే విదియ, సప్తమి, మరియు ద్వాదశి తిథులు.
3. జయ తిథులు అంటే మంగళవారము వచ్చే తదియ, అష్టమి, మరియు త్రయోదశి తిథులు.
4. రిక్త తిథులు అంటే శనివారం వచ్చే చవితి, నవమి, మరియు చతుర్దశి తిథులు.
5. పూర్ణ తిథులు అంటే గురువారం వచ్చే పంచమి, దశమి, మరియు పౌర్ణమి తిథులు.

పైన చెప్పిన వారములలో వచ్చిన తిథులు ఏ శుభ ముహూర్తము నిర్ణయించుట కైనను శుభముగా ఉండును. ఇప్పుడు సూక్ష్మంగా ప్రతి తిథి యొక్క సహజ ఫలితాలు మనం నేర్చుకుందాము.

**1. పాడ్యమి –** అమావాస్య తరువాత వచ్చే పాడ్యమి శుభముకాదు అని గుర్తించ వలెను. కాని పౌర్ణమి తరువాత వచ్చే పాడ్యమి శుభమైనది కాబట్టి పౌర్ణమి తరువాత వచ్చే పాడ్యమికి ముహూర్తములు పెట్టుట శాస్త్ర సమ్మతము.

**2. విదియ –** ఈ తిథి శుభ తిథి. కాబట్టి మనము ఈ తిథిలో శుభ ముహూర్తము నిర్ణయించ వచ్చును.

**3. తదియ –** ఒక విషయం ఏమంటే ఈ తిథి కనుక శుక్ల పక్షంలో అయితే మిక్కిలి శ్రేష్ఠం. కృష్ణ పక్షం అయితే తిథి ఉత్తరార్థం సమయంలో శుభ ఫలితం ఇవ్వదు కాబట్టి పూర్వార్థములోనే ఏ శుభ ముహూర్తమైన నిర్ణయించుట మేలు. కాని బుధవారం ధనిష్టా నక్షత్రము అయితే పనికిరాదు.

**4. చవితి –** ఈ తిథి రిక్త తిథి కాబట్టి మిక్కిలి లాభదాయకము కాదు. మరియు ఈ తిథి ఉత్తరార్థములో చంద్రుడు ఉంటాడు కాబట్టి ఏ శుభ కార్యము నిర్ణయించ కూడదు.

**5. పంచమి –** ఈ తిథి పూర్ణ తిథి కాబట్టి అన్ని శుభ కార్యములు చేయవచ్చును కాని మంగళవారం ఉత్తరాషాఢ నక్షత్రం అయితే పనికిరాదు.

**6,7. షష్ఠి మరియు సప్తమి –** ఈ తిథులలోకూడా అన్ని శుభ కార్యములు చేయవచ్చును. కాని గురువారం ఉత్తరా నక్షత్రం అయితే పనికిరాదు.

**8. అష్టమి –** ఇది జయ తిథి అంటే శివాధిపత్యం గల తిథి కాబట్టి ఎక్కువ లాభదాయకము కాదు. ఎందుకంటే శివుడు విష సర్పాధారియే కాక కంఠవిషమును కూడా భరించుచూ స్మశానములో వశించును కావున ఈ తిథిని శ్రేష్ఠ తిథిగా పండితులు ఒప్పుకొనరు. అయితే శుక్లపక్షములో ఈ తిథి పూర్వార్థంలో చంద్రుడు ఉండును కాబట్టి ఆ సమయమందు శుభ ముమూర్తములు నిర్ణయించకూడదు. కాని ఉత్తరార్థమందు అయితే శుభ ముహూర్తములు చేయవచ్చును. కాని శుక్రవారము జ్యేష్ఠా నక్షత్రం అయితే పనికిరాదు.

**9. నవమి –** ఇది రిక్త తిథి కాబట్టి అన్నివిధాల విడుచుట మేలు. అయిననూ శుక్ల పక్షములో వచ్చే నవమి అయితే కొంతవరకు శుభదాయకముగా ఉండును కాని ఆదివారము భరణి నక్షత్రం అయితే పనికిరాదు.

**10. దశమి –** ఈ తిథి గురు ఆధిపత్య తిథి కాబట్టి అన్ని శుభ కార్యములకు మిక్కిలి శ్రేయోదాయకమని మనం గమనించాలి. అయితే కృష్ణ పక్ష దశమి ఉత్తరార్థంలో చంద్రుడు ఉంటాడు కాబట్టి  పూర్వార్థమందే ఏ శుభ కార్యమున కైననూ ముహూర్తమును నిర్ణయించు కొనవచ్చును.

**11. ఏకాదశి –** ఈ తిథిలో శుక్ల పక్ష ఉత్తరార్థంలో చంద్రుడు ఉంటాడు కాబట్టి ఏకాదశి ద్వితీయార్థ భాగమును శుభ ముహూర్తమును నిర్ణయించరాదు. అంటే శుక్ల పక్ష ఏకాదశి పూర్వార్థములోనే మనము ఏ శుభ కార్యక్రమమున కైనను ముహూర్తమును నిర్ణయించ వచ్చును. సోమవారము ఏకాదశి చిత్తా నక్షత్రము అయితే పనికిరాదు.

**12. ద్వాదశి –** శనివారము రేవతి నక్షత్రం అయితే ద్వాదశి పనికిరాదు.

**13. త్రయోదశి –** ఈ తిథి శుక్ల పక్షములో అయితే అత్యంత శుభమైన తిథిగా మనం తెలుసుకోవాలి. ఏ శుభ కార్యమునకైనను త్రయోదశి నాడు ముహూర్తము చేయుటవల్ల ఆ శుభ కార్యము దిగ్విజయముగా జరుగుటయే కాక ముహూర్త బలముతో పాటు తిథిబలం కూడా కలిపి మంచి శుభ ఫలితములు కూడా కలుగుతాయి. త్రయోదశిలో దగ్ధ యోగ ముండదు. కాబట్టి ఇది ఉత్తమ తిథి.

**14. చతుర్ధశి –** ఇది రిక్త తిథి కాబట్టి వివాహములకు పనికిరాదు. అయినను శుక్ల పక్ష చతుర్ధశి శుభమైనదే. కృష్ణ పక్ష చతుర్ధశి అంటే అమావాస్య ముందు వచ్చిన చతుర్ధశి అశుభపు తిథిగా పేర్కొనబడింది.

**15. పౌర్ణమి –** పౌర్ణమి తిథి బుధాధిపత్యం చేత శుభమైన తిథిగా చెప్పబడిననూ పూర్వార్థమందు చంద్రుడు ఉండుట వలన చంద్ర దోష నివారణార్థం ద్వితీయార్థమందే లగ్నములు పెట్టుట శుభం మరియు శ్రేయోదాయకము.

**16. అమావాస్య –** దీనికి అధిపతి కేతువు. కావున అన్ని శుభ కార్యములకు విరుద్ధమైనదిగా భావించవలెను. ఎందుకంటే అపర కర్మలు మాతా పితురుల ఆబ్ధికములు, క్షుద్ర మంత్ర తంత్ర కనికట్టు విద్య, దేవతా పూజలకు ప్రసిద్ధం కాబట్టి శుభ కార్యములకు విడుచుట మేలు.

పైన చెప్పిన విషయములే కాక కొన్ని తిథులు మాస ప్రకారము దోషభూయిష్ఠమని మనము తెలుసుకోవలెను. ఆ తిథులు మాసములు ఈ క్రింద ఇస్తున్నాను. జాగ్రత్తగా పరిశీలించాలి.

1. ప్రతి చైత్ర మాసములో రెండు పక్షములు అంటే కృష్ణ పక్షము మరియు శుక్ల పక్షములందు వచ్చే అష్టమి, నవమి తిథులు రెండింటిని విడువవలెను.
2. ప్రతి వైశాఖ మాసములో రెండు పక్షములు అంటే కృష్ణ పక్షము మరియు శుక్ల పక్షములందు వచ్చే ద్వాదశి తిథిని విడువవలెను.
3. ప్రతి జ్యేష్ఠ మాసములో కృష్ణ పక్షములో వచ్చే చతుర్ధశి, శుక్ల పక్షములో వచ్చే త్రయోదశిని విడువవలెను.

4. ప్రతి ఆషాఢ మాసములో కృష్ణ పక్షములో వచ్చే షష్ఠి, శుక్ల పక్షములో వచ్చే సప్తమిని విడువవలెను.
5. ప్రతి శ్రావణ మాసములో కృష్ణ పక్షము మరియు శుక్ల పక్షములో వచ్చే విదియ మరియు తదియ – ఈ రెండు తిథులను విడువవలెను.
6. ప్రతి భాద్రపద మాసములో కృష్ణ పక్షము మరియు శుక్ల పక్షములో వచ్చే పాడ్యమి మరియు విదియ తిథులను విడువవలెను.
7. ప్రతి ఆశ్వయుజ మాసములో కృష్ణ పక్షము మరియు శుక్ల పక్షములో వచ్చే దశమి మరియు ఏకాదశి తిథులను విడువలెను.
8. ప్రతి కార్తీక మాసములో కృష్ణ పక్షములో వచ్చే పంచమి, శుక్ల పక్షములో వచ్చే చతుర్ధశిని విడువవలెను.
9. ప్రతి మార్గశిర మాసములో కృష్ణ పక్షములోను మరియు శుక్ల పక్షములోను, ఈ రెండు పక్షములలో వచ్చే సప్తమి, అష్టమి తిథులను విడువవలెను.
10. ప్రతి పుష్య మాసములో కృష్ణ పక్షము మరియు శుక్ల పక్షము, ఈ రెండు పక్షములలో వచ్చే చవితి, పంచమి తిథులను విడువవలెను.
11. ప్రతి మాఘ మాసంలో కృష్ణ పక్షములో వచ్చే పంచమి, శుక్ల పక్షములో వచ్చే షష్ఠి తిథులను విడువవలెను.
12. ఏ శుభకార్యక్రమమునకైనా పౌర్ణమి తిథి శుభదినమైనా, ఆషాఢ, భాద్రపద పుష్యమాసములో మాత్రం శుభం కాదు.
13. ప్రతి ఫాల్గుణ మాసములో కృష్ణ పక్షములో వచ్చే చవితిని, శుక్ల పక్షములో వచ్చే తదియను విడువవలెను.
14. గండ తిథులు
15. షణ్ణవతి శ్రాద్ధ దినములు

నేను పైన ఇచ్చిన శుభతిథులు ఉన్నా ఆ తిథి ఉన్న సమయం అంతా శుభకరము కాదు. అందువల్ల మీరు ఏ తిథిలో ఏ సమయము ముహూర్తానికి అనర్హమో ఈ క్రింద ఇస్తున్నాను కాబట్టి మీరు ముహూర్త నిర్ణయం చేసే సమయంలో ఏ తిథి నిర్ణయించుకున్నా గండ సమయం త్యజించాలి.

**గండ తిథులు ఈ క్రిందివి:–**

1. పంచమి తిథిలో ఆఖరి ఘడియ

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Sarvanga+Muhoortha+Sarani**

* * *